క్లుప్తంగా

విరాళం అందజేత



బోధన్: పట్టణ హనుమాన్ దీక్ష సేవా సమితి ప్రతినిధులకు బోధన్ ఎమ్మెల్యే మహ్మద్ షకీల్ సతీమణి అయేషా ఫాతిమా రూ.25 వేల విరాళం అందించారు. బుధవారం స్థానిక ఏక చక్రేశ్వరాలయం ఆవరణలో గల హనుమాన్ దీక్ష స్వాముల సన్నిధిలో స్వాములను కలిసి విరాళం అందజేశారు. బీఆర్ఎస్ నాయకుడు నాగన్‌పల్లి మధు, బీఆర్ఎస్వీ నియోజకవర్గ కన్వీనర్ వడ్ల సతీష్‌చారి పాల్గొన్నారు.

ఉగాది పురస్కారం



బోధన్: బోధన్‌కు చెందిన పంపా సాహితీ పీఠం అధ్యక్షుడు, ప్రభుత్వ తెలుగు ఉపాధ్యాయుడు పురాణే అజయ్ కుమార్ సాహితీ సేవలను గుర్తించి హైదరాబాద్‌కు చెందిన విశ్వశ్రీ ఫౌండేషన్ ఉగాది జాతీయ పురస్కారానికి ఎంపిక చేసింది. మంగళవారం రాత్రి హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలోని దొడ్డి కొమరయ్య భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో అజయ్ కుమార్‌కు ఉగాది జాతీయ పురస్కారాన్ని అందించారు. నవ్యాంధ్ర రచయితల సంఘం అధ్యక్షుడు కళారత్న బిక్కి కృష్ణ, ఐఆర్ఎస్ విశ్రాంత అధికారి నరసింహప్ప, తదితరుల చేతుల మీదుగా పురస్కారం అందుకున్నట్లు పురస్కార గ్రహీత అజయ్ కుమార్ బుధవారం తెలిపారు. కవితా రంగంలో తాను అందిస్తున్న సేవలను గుర్తించిపురస్కారానికి ఎంపిక చేశారని పేర్కొన్నారు.

చెక్కుల పంపిణీ



నవీపేట: నిజాంపూర్‌కి చెందిన బాధితులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను బుధవారం అందజేసినట్లు బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. గ్రామానికి చెందిన యాతాలం మల్లయ్యకు రూ.60 వేలు, గోవూరు శ్రీనివాస్‌కు రూ. 40 వేలు మంజూరైనట్లు ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు బుచ్చన్న, రమేష్, కృష్ణ పాల్గొన్నారు.

హాసాకొత్తూర్‌లో ఇద్దరికి..



కమ్మర్‌పల్లి: హాసాకొత్తూర్‌లోని ఇద్దరికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను స్థానిక బీఆర్ఎస్ నాయకులు బుధవారం అందజేశారు. జి.లింబాయికి రూ.24.50 వేలు, ఆర్.గంగన్నకు రూ.22 వేలు మంజూరైనట్లు నాయకులు తెలిపారు. సొసైటీ వైస్ చైర్మన్ గడ్డం శ్రీధర్, నాయకులు నోముల నరేందర్, కిరీటి, గోపి, తదితరులు పాల్గొన్నారు.

అనాథ శవానికి అంత్యక్రియలు

బాల్కొండ: మండల కేంద్రంలో విద్యా వనరుల కేంద్రం ముందర పడి ఉన్న అనాథ శవానికి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో అంత్యక్రియలు నిర్వహించారు. కొంత కాలంగా మండల కేంద్రంలో భిక్షాటన చేసుకుంటూ జీవనం సాగించే వ్యక్తి బుధవారం ఉదయం మరణించాడు. దీంతో జీపీ ఆధ్వర్యంలో అంత్యక్రియలు నిర్వహించారు. ఉప సర్పంచ్ వాహబ్, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

ఉగాది సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



బోధన్: శోభకృత్‌నామ ఉగాది నూతన తెలుగు సంవత్సరం పురస్కరించుకుని బోధన్ కమ్మ సంఘం, కాకతీయ చేయూత ట్రస్ట్ సంయుక్తంగా ముద్రించిన క్యాలెండర్‌ను సంఘం ప్రతినిధులు ఆవిష్కరించారు. బుధవారం పట్టణ శివారులోని కమ్మ సంఘం భవన్‌లో ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సంఘ ప్రతినిధులు పీవీ సుబ్బారావు, శివన్నారాయణ, వై. శ్రీనివాస్, కాట్రగడ్డ భారతి, డాక్టర్ సునీల్ కుమార్, మినార్‌పల్లి మాజీ సర్పంచ్ మువ్వ చలపతి రావు పాల్గొన్నారు.

ఘనంగా ఉగాది వేడుకలు

జిల్లా వ్యాప్తంగా ఉగాది వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఇంటి వద్ద, ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాల వద్ద ప్రధాన అర్చకులు పంచాంగ పఠనం చేశారు. పాడి పంటలు బాగా పండుతాయని, ప్రజలు సుఖసంతోషాలతో ఉంటారని తెలిపారు. పలుచోట్ల ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. పండుగ విశిష్టత గురించి వివరించారు. ఎడపల్లి మండలంలోని జానకంపేట, పోచారం, ఠాణాకలాన్, చందూరు మండల కేంద్రంతో పాటు లక్ష్మాపూర్‌లో, బోధన్ మండలం పెగడాపల్లిలో ఉగాది పండగ సందర్భంగా గ్రామస్తులు కోలాటాలతో ఆకట్టుకున్నారు.

– సాక్షి నెట్‌వర్క్



పాలెంలో .. పురోహితుడు రంజిత్ శర్మ



మోర్తాడ్ హనుమాన్ మందిరం ఆవరణలో కొత్త పంచాంగ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న భక్తులు



నందిపేట కేదారీశ్వర ఆశ్రమంలో..వేద పండితులు



నందిపేట్: నందికేశ్వరాలయంలో ఉగాది పచ్చడిని పంచుతున్న గ్రామ పెద్దలు



నవీపేటలో పచ్చడి రుచిని ఆస్వాదిస్తున్న భక్తులు



పెగడాపల్లిలో జడకొప్పులాట ఆడుతున్న గ్రామస్తులు



బాల్కొండ: కిసాన్‌నగర్‌లో ఉగాది పచ్చడి పంపిణీ



రుద్రూర్: గైని గుట్ట ఆలయంలో పంచాంగ శ్రవణం చెబుతున్న ఆలయ అర్చకుడు పరమేశ్వర మహరాజ్



చందూర్ మండలం లక్ష్మాపూర్‌లో..



చందూర్‌లో జడకొప్పులాట ఆడుతున్న కళాకారులు



కోటగిరి మండల కేంద్రంలో పంచాంగ శ్రవణం



ఠాణాకలాన్‌లో కోలాటాలు వేస్తున్న గ్రామస్తులు



లక్ష్మాపూర్‌లో కోలాటం ఆడుతున్న గ్రామస్తులు



బాల్కొండ మండల కేంద్రంలో ఉగాది వేడుకల్లో పాల్గొన్న ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు



బోధన్‌లోని శివాలయంలో.. సంతోష్ శర్మ



శివాలయంలో హాజరైన భక్తులు



ఆర్మూర్‌టౌన్: పద్మశాలి సంఘం 6వ తర్ప ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు



గోవింద్‌పేట్ వేణు గోపాలస్వామి ఆలయంలో..

రామాలయ నిర్మాణానికి భూమి పూజ



భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న పోచారం సురేందర్ రెడ్డి, తదితరులు



రుద్రూర్‌లో కుర్మ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ప్రజాప్రతినిధులు

రుద్రూర్: మండల కేంద్రంలో నూతనంగా నిర్మించనున్న సీతారామచంద్ర స్వామి ఆలయ నిర్మాణానికి బుధవారం భూమి పూజ చేశారు. ఆలయ నిర్మాణానికి అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి రూ.40 లక్షలు మంజూరు చేశారు. భూమి పూజ కార్యక్రమాన్ని వీడియో కాల్ ద్వారా స్పీకర్ వీక్షించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి పోచారం సురేందర్ రెడ్డి, జెడ్పీటీసీ నరోజి గంగారాం, గ్రామ సర్పంచ్ ఇందూర్ చంద్రశేఖర్, రైతు బంధు మండల కన్వీనర్ తోట సంగయ్య, విండో చైర్మన్ సంజీవరెడ్డి, వైస్ ఎంపీపీ నట్కరి సాయిలు, విండో మాజీ చైర్మన్ పత్తి రాము, ఆలయ నిర్మాణ కమిటి సభ్యులు, హన్మాన్ స్వాములు పాల్గొన్నారు.

రుద్రూర్‌లో అభివృద్ధి పనులకు..

రుద్రూర్: మండల కేంద్రంలో ఎస్‌డీఎఫ్ నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు బుధవారం బాన్సువాడ నియోజకవర్గ ఇన్‌చార్జి పోచారం సురేందర్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా చౌడేశ్వరి దేవి ఆలయంలో పూజలు నిర్వహించారు. కుర్మ సంఘం, దేవాంగ సంఘం కమ్యూనిటీ హాళ్లు, అంగడి బజార్ శ్రీ వీరహన్మాన్ మందిర ప్రహరీకి భూమి పూజ చేశారు. వీటికి శాసన సభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి రూ.25 లక్షలు మంజూరు చేశారు. గ్రామ సర్పంచ్ ఇందూర్ చంద్రశేఖర్, జెడ్పీటీసీ నరోజి గంగారాం, వైస్ ఎంపీపీ నట్కరి సాయిలు, కుల సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి..

బోధన్‌రూరల్(బోధన్): సాలూర మండల కేంద్రంలో దండోర కమ్యూనిటీ హాల్ కాంపౌండ్ నిర్మాణ పనులను ఎంపీపీ బుద్దె సావిత్రి ప్రారంభించారు. కాంపౌండ్‌కు స్థానిక ఎమ్మెల్యే షకీల్, సీడీసీ నిధుల నుంచి రూ.5 లక్షలు మంజూరు చేశారు.

పోలేరమ్మ ఆలయ నిర్మాణానికి..

నందిపేట్ (ఆర్మూర్): కౌలుపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని రైతు ఫారం గ్రామంలో పోలేరమ్మ మందిర నిర్మాణం కోసం భూమి పరమహంస పరివ్రాజక బాలయోగి రాములు మహరాజ్ చేతుల మీదుగా భూమి పూజ నిర్వహించారు. గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



సాలూరలో.. ఎంపీపీ బుద్దె సావిత్రి



కౌలుపూర్‌లో.. బాలయోగి రాములు మహరాజ్

ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేయాలి

బోధన్: బోధన్ కేంద్రంగా ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేయాలని డిమాండ్‌తో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ఎదుట న్యాయవాదులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఉగాది పర్వదినం వేళ కొనసాగాయి. బుధవారం నాటికి దీక్షలు 94వ రోజుకు చేరాయి. దీక్షలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం. గంగారెడ్డి, మాజీ కౌన్సిలర్ ఖాజా ఫయాజొద్దీన్‌లు కూర్చున్నారు. ప్రత్యేక జిల్లా కోసం పార్టీలకతీతంగా ఉద్యమాన్ని కొనసాగిస్తున్నామని న్యాయవాదులు తెలిపారు. సీనియర్ న్యాయవాది హన్మంత్‌రావు దీక్షలను ప్రారంభించారు.



రిలే నిరాహార దీక్షలు చేస్తున్న న్యాయవాదులు

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

బాల్కొండ: చిట్టాపూర్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం బీఆర్ఎస్ నాయకులు ప్రారంభించారు. గ్రామంలో రూ.25 లక్షల నిధులు సీసీ రోడ్ల నిర్మాణాలకు మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గోవర్ధన్ గౌడ్, శ్యామ్, సాయన్న, సూర్యప్రకాశ్, ఉప సర్పంచ్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



పనులు ప్రారంభిస్తున్న బీఆర్ఎస్ నేతలు

మహిళా రైతులకు సన్మానం

కమ్మర్‌పల్లి: మండలంలోని కోనాసముందర్, అమీర్‌నగర్, చౌట్‌పల్లి, హాసాకొత్తూర్‌లోని మహిళా రైతులను సేవ్ గ్లోబల్ ఫార్మర్స్ ఆధ్వర్యంలో బుధవారం సన్మానించారు. కంతి శ్యామల, సామ స్వాతి, గంగం బుజ్జక్క, అల్లకొండ స్వప్న, రాధారపు లక్ష్మీలను మహిళా దినోత్సవం పురస్కరించుకొని శాలువాలతో సన్మానించారు. సంస్థ ప్రతినిధులు అశోక్, శ్రీను, సుర సంజీవ్, ఎడ్ల శ్రీకాంత్, ప్రసాద్, నవీన్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



సన్మానిస్తున్న సేవ్ గ్లోబల్ ఫార్మర్స్ సభ్యులు

ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ పుస్తకం అందజేత



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని ప్రముఖ న్యాయవాది లోక భూపతిరెడ్డి, చిలుక కిష్టయ్యలకు సామాజిక సేవకుడు పట్వారి తులసి రూపొందించిన ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ అంశాల పుస్తకాన్ని బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా లోక భూపతి రెడ్డి మాట్లాడుతూ.. నేటి విద్యార్థులు, యువతకు అవసరమయ్యే చారిత్రక అంశాలు ఒక పుస్తక రూపంలో తులసి రూపొందించడం అభినందనీయమన్నారు. నేటి తరానికి ఆయన ఆదర్శమని అన్నారు.

ఘనంగా ఆర్యసమాజ్ వ్యవస్థాపక దినోత్సవం




బోధన్‌టౌన్(బోధన్): తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినాన బుధవారం పట్టణంలోని ఆర్యసమాజ్ గోశాలలో ఉగాది పండుగను ఘనంగా నిర్వహించారు. ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. అనంతరం ఆర్యసమాజ్ 148వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా సామూహిక యజ్ఞంతో పాటు ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించారు. ఆర్యసమాజ్ కమిటీ ప్రతినిధులు ఉన్నారు.

బ్రాహ్మణ్‌పల్లి గ్రామ కమిటీ ఎన్నిక

జక్రాన్‌పల్లి: బ్రాహ్మణ్‌పల్లి గ్రామాభివృద్ధి కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా కొప్పు రాజేందర్, ఉపాధ్యక్షుడిగా బోయిడి అశోక్, నాగుల నాగేశ్, ప్రధాన కార్యదర్శిగా సింగారం నాగభూషణం, కోశాధికారిగా ఇమాన్యుయేల్, సభ్యులను ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షుడు రాజేందర్ మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.

సర్వ సమాజ్ సభ్యుల ప్రమాణ స్వీకారం



ఆర్మూర్‌టౌన్: పట్టణంలో సర్వసమాజ్‌లో అధ్యక్షుడు ఆకుల రాజు సమక్షంలో బుధవారం నూతన సర్వసమాజ్ ఉపాధ్యక్షుడు వైద్య రవీందర్, ప్రధాన కార్యదర్శిగా కర్తన్ దినేష్‌లు, సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నూతన ఎన్నికైన వారిని క్షత్రియ సమాజ్ సభ్యులు శాలువా పూల మాలతో సత్కరించారు. కార్యక్రమంలో క్షత్రియ సమాజ్ అధ్యక్ష, కార్యదర్శులు మదన్ మోహన్, బా రడ్ గంగా మోహన్, ప్రాంతీయ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి పండిత్ ప్రేమ్, ఉపాధ్యక్షులు రెడ్డి ప్రకాష్, డీకే శ్రీనివాస్, కోశాధికారి వైద్య సంజయ్, సంయుక్త కార్యదర్శులు హజారి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

తై బజార్ వేలం సాగేనా..!

- బాల్కొండలో గురువారం వేలం
- గతేడాది రూ.5.64 లక్షలకు దక్కించుకుని..
- ఇప్పటికీ చెల్లించని వైనం



బాల్కొండ: బాల్కొండ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించ తలపెట్టిన తై బజార్ వేలం సాగేనా అనే అనుమానాలను స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. బాల్కొండ మండల కేంద్రంలో ప్రతి గురువారం సంత నిర్వహిస్తారు. సంత నిర్వహణలో వ్యాపారస్తుల నుంచి రుసుం వసూలు చేసుకుని, సంతలో సదుపాయాలను సమకూర్చుతారు. దీనికి ప్రతి సంవత్సరం ప్రారంభంలో తైబజార్ వేలం పాటను నిర్వహిస్తారు. గతేడాది గ్రామానికి చెందిన ఒకరు రూ.5.64 లక్షలకు దక్కించుకున్నారు. కానీ ఇప్పటి వరకు లక్ష రూ.1.50 లక్షలు మాత్రమే చెల్లించారు. మిగతా సొమ్ము గురించి అడిగే నాథుడే దిక్కు లేదు. జీపీ నుంచి నామ మాత్రంగా నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. నిబంధనల ప్రకారం టెండర్ దక్కించుకున్న వారి నుంచి ముందుగానే అగ్రిమెంట్ చేసుకుని ఖాళీ చెక్కులు తీసుకోవాలి. కానీ బాల్కొండ జీపీలో ఇదంత సాగకుండా కేవలం అనుకున్న వారిని కలిస్తే చాలు పనులు అయిపోతాయనే ఆరోపణలున్నాయి.

ఆదాయం గండి కొట్టడానికి ప్రయత్నాలు..

వచ్చే ఆర్థిక సంవత్సరం కోసం తైబజార్ వేలాన్ని గురువారం నిర్వహించటానికి జీపీ అధికారులు ప్రకటన చేశారు. కానీ తైబజార్ వేలంలో జీపీ ఆదాయానికి గండి కొట్టటానికి అప్పుడే ప్రయత్నాలు ముమ్మరమయ్యాయి. తైబజార్ వేలంలో పాట పాడే వారు ముందుగానే కుమ్మక్కవుతున్నారు. సిండికేట్‌గా మారి తైబజార్ వేలం తక్కువకు వేయటానికి ప్రయత్నం చేస్తున్నట్లు తెలిసింది. నిబంధనల ప్రకారం రావాల్సిన ఆదాయం రాకుంటే టెండర్‌ను రద్దు చేస్తారు. కానీ ఇక్కడ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాలి. జీపీ ఆదాయానికి గండికొట్టకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

గంగపుత్ర సంఘం నూతన కార్యవర్గం



మోర్తాడ్‌లో గంగపుత్ర సంఘం సభ్యులు



పద్మశాలి సంఘం నూతన కార్యవర్గ సభ్యులు

మోర్తాడ్: మోర్తాడ్ గంగపుత్ర సంఘం నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నూతికట్టు నవీన్, ఉపాధ్యక్షుడిగా తోపారం శశి, కార్యదర్శిగా ఎర్ర అంజయ్య, కోశాధికారిగా నూతికట్టు గంగామోహన్‌లు ఎన్నికయ్యారు. సంఘం పెద్దలు ఎర్ర పోచయ్య, మగ్గిడి శంకర్, రాములు, అశోక్, సత్యనారాయణ, శ్రీనివాస్, గంగాధర్, ప్రదీప్, సతీష్, జలం తదితరులు పాల్గొన్నారు. సంఘం అభివృద్ధికి తోడ్పాటు అందిస్తామని నూతన కార్యవర్గ సభ్యులు హామీ ఇచ్చారు.

పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

కమ్మర్‌పల్లి: కమ్మర్‌పల్లి ఓం శ్రీ పద్మశాలీ విజయ సంఘం అధ్యక్షుడిగా చింత శ్రీనివాస్ ఎన్నికయ్యారు. బుధవారం ఉగాది పండగను పురస్కరించుకొని సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. ఉపాధ్యక్షుడిగా సిలివేరి దామోదర్, కార్యదర్శిగా చాట్ల వాయు నరేందర్, కోశాధికారిగా అన్నం గణపతిరాం, దైవశెట్టిగా చాట్ల హన్మాండు, కార్యవర్గ సభ్యులుగా వంగ నవీన్‌కుమార్, సిలివేరి ప్రసాద్, చింత రామస్వామి తదితరులను ఎన్నుకున్నారు.

ఉప్లూర్‌లో..

ఉప్లూర్‌లోని ఓం శ్రీ మొదటి పద్మశాలి సంఘం నూతన కార్యవర్గ సభ్యులను బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అలిశెట్టి అరవింద్, ఉపాధ్యక్షుడిగా జిందం శ్రీనివాస్, కార్యదర్శిగా నాగుల ప్రసాద్‌లను ఎన్నుకున్నారు.

వీడీసీ నూతన కార్యవర్గం ఏర్పాటు

మోర్తాడ్: మోర్తాడ్ గ్రామాభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని వారు బాధ్యతలు స్వీకరించారు. అధ్యక్షుడిగా జైడి చిన్న గంగారెడ్డి, ఉపాధ్యక్షుడిగా ఒల్లెం శ్రీనివాస్, కార్యదర్శిగా ఏడీ శ్రీనివాస్, కోశాధికారిగా లింభన్నలను ఎంపిక చేశారు. నూతన కార్యవర్గంతో అర్చకుడు ప్రవీణ్ చారి పూజలు చేయించారు.

